క్లుప్తంగా

బొడ్రాయి వేడుకలు



చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం తో పాటు బొడ్రాయి వార్షికోత్సవం, ముత్యాలమ్మ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీసు పూలమ్మ, ఎంపీటీసీ భర్తాపురం ఉదయమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, ఆయూబ్ పాషా పాల్గొన్నారు.

లచ్చతండాలో..



మరిపెడ రూరల్: మండలంలోని తండధర్మారం రెవెన్యూ పరిధిలోని లచ్చతండా గ్రామ పంచాయతీ శివారు సోమ్లతండా, అమీర్యతండాలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో గల శ్రీ భూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కురవి/నెల్లికుదురు: ఈనెల 11వ తేదీన చలో కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా జరగబోయే ప్రజాగర్జన వాల్‌పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శులు కర్నం రాజన్న, వరిపెల్లి వెంకన్న, నాయకులు శ్రీనివాస్, సమ్మయ్య, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాల ద్వారా నేరుగా వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని కోరుతూ మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్‌కు మంగళవారం తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డుల యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం రాష్ట్ర కోశాధికారి జనార్దన్ మాట్లాడారు.

ఉద్యమిద్దాం..

నెహ్రూసెంటర్: బంగారు తెలంగాణ కోసం మరో ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉద్యమించాలని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్, రాష్ట్ర అధ్యక్షులు కోట్యానాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ అభివృద్ధిపై రౌంట్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో గుగులోత్ భీమానాయక్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాంచంద్రయ్య, ఎంసీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సయ్య, పీవైఎల్ రాష్ట్ర నాయకులు యాకయ్య, వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాములునాయక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఐఎఫ్‌టీయూ అనుబంధ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రవి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఈనెల 12న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టనున్నామన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 22 తర్వాత సమ్మెకు దిగుతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోమనర్సయ్య, ధర్మారపు శ్రీను, మంగ్యా పాల్గొన్నారు.

అన్నదాత వేషధారణలో చిన్నారి



కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో మొగులగాని విజయ్, సుప్రియ కుమారుడు అర్జున్‌కు నాలుగు నెలలు నిండిన సందర్భంగా వ్యవసాయంపై వారికున్న మక్కువతో పంటక్షేత్రం, చిన్నారికి వేసిన అన్నదాత వేషధారణ మంగళవారం అందరిని అలరించింది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

‘చెరువుల పండుగ’ ఘనంగా నిర్వహించాలి

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలో జరిగే దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో చైర్మన్ వీరన్న మాట్లాడుతూ.. 8న ఊరూరా చెరువుల పండుగ, పెద్ద చెరువు వద్ద బతకమ్మలతో పాటు బోనాలతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 16న పట్టణ ప్రగతి కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించనున్నామని, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, డీఈ భీమానాయక్, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



దోర్నకల్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న

ఘనంగా నిర్వహించాలి

దంతాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8న నిర్వహించే చెరువుల పండగా, సాంస్కృతిక హేల కట్టపై భోజనాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహంచాలని ఎంపీపీ ఒలాద్రి ఉమామల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోగల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖర్చుల నిమిత్తం మండలానికి రూ.3.95లక్షలు కేటాయించినట్లు ఆమె తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ప్రాతిపదికన రూ.15వేల నుంచి రూ.30వేల వరకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెండ్యాల నరేష్, ఎంపీడీఓ విజయలక్ష్మి, నీటిపారుదల శాఖ డీఈ వినయ్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఈనెల 8న చెపట్టే చెరువుల పండుగను విజయవంతం చేయాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతు శ్రీనివాస రెడ్డి రైతులకు, ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరారవు, ఎంపీడీఓ శేశాద్రి, ఎంపీఓ పార్థసారథి, ఏఓ నెలకుర్తి రవీందర్‌రెడ్డి, ఎంఈఓ గుగులోతు రాము, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ పాల్గొన్నారు.



నెల్లికుదురు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి

ఉత్సవాలను జయప్రదం చేయాలి

కురవి: దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, ఎంపీడీఓ సరస్వతీ, ఎంపీఓ రఘుపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్పెషల్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల అసంతృప్తి

గూడూరు: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న గురువారం జరుపనున్న ఊరూరా చెరువుల పండుగపై మండల సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ రోజారాణి, నీటిపారుదల శాఖ అధికారులు కల్సి మండలంలోని సర్పంచ్‌లకు చెరువుల పండుగ నిర్వహణ, ఖర్చులపై అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ రోజారాణి ఊరూరా చెరువుల పండుగ ఖర్చులకై ప్రభుత్వం ప్రతీ గ్రామపంచాయతీకి రూ.20వేలు ఇస్తుందని, మిగతా ఏమైనా ఖర్చులు ఉంటే మీరే జీపీ ద్వారా పెట్టుకోవాలని తెలిపారు. వెంటనే ఒక్కరిద్దరు సర్పంచ్‌లు మేడం మా వల్ల కాదు, మేము ఆ పండుగ చేయడానికి సిద్ధంగా లేము, మీరిచ్చే రూ.20వేలు ఖర్చులకు సరిపోవు. ఇప్పటికే అప్పులపాలై ఉన్నాం. మా వల్ల కాదు, మీరే చేసుకోమంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తూ బయటికి కదిలారు. దీంతో అధికారులు చేసేదేమి లేక మండల కేంద్రానికి చెందిన జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి. ఖాసీంకు సమాచారం అందించారు. వెంటనే కార్యాలయం చేరుకున్న ఆయన బయట ఉన్న సర్పంచ్‌లను పిలిచి నచ్చజెప్పే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. చెరువుల పండుగ విషయమై జరిగిన సమావేశంలో సర్పంచ్‌ల అసంతృప్తి అంటూ కొందరు విలేకరులకు సమాచారం అందించారు. ఈ విషయమై ఎంపీడీఓ రోజారాణిని అడగ్గా, ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోవు అంటున్నారు. అవసరమైతే మేమే రూ.10వేలు ఇస్తాం మీరే చేసుకోమంటూ.. అసంతృప్తిగా వెళ్లారని అన్నారు.

ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం

గూడూరు: కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాంబాబునాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలను నమ్మించి మోసం చేసే ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మేరుగు మల్లయ్యగౌడ్, బత్తుల లక్ష్మణ్, రాసమల్ల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వడ్లకొండ యాకయ్యగౌడ్, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని సంబురాలు

దంతాలపల్లి: రాష్ట్రంలో ఏం సాధించారని తెలంగాణలో సంబురాలు జరుపుతున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈనెల 2నుంచి 12వరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహంచే దీక్షా దివస్‌లో భాగంగా మంళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముంజపల్లి వీరన్న, రాజేశ్వర్ రెడ్డి, సెగ్గం యాకయ్య, ఊడుగుల రాములు, లింగయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయి

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ: టీఆర్ఎస్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో గతంలో కంటే ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలు ప్రతి తండా, గ్రామం తిరిగి తెలుసుకుంటున్నానని నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజల మధ్య ఉన్న వ్యక్తిని మీ కోసం పనిచేసే వ్యక్తిని మరువవద్దన్నారు. ఓటు అడిగే హక్కు నాకే ఉందన్నారు. ఇతర పార్టీల కల్లబొల్లి మాటలు చెప్పి నమ్మిస్తారని మీరు మోసపోవద్దని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరరవికుమార్, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ శారదరవీందర్, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

భూమి ఇవ్వాలంటూ ఆందోళన



నర్సింహులపేట: 25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని మాకే ఇవ్వాలంటు మండలంలోని ఎర్రచక్రుతండాకు చెందిన రైతులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ బాటిళ్లతో ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రచక్రుతండాలోని 180 సర్వే నంబర్‌లో గల 2–11 ఎకరాల భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారని గొడవ చేశారు. తహసీల్దార్ వివేక్, ఎస్సై మంగీలాల్ బాధిత రైతులతో మాట్లాడారు. ఏమైనా ఆధారాలు ఉంటే కోర్టుకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని ఎస్సై చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యాలయం ఎదుట గొడవ చేస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా ఎర్రచక్రుతండాలో 2012 సంవత్సరంలో జాటోత్ తేజా, సుక్యాల నుంచి పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం 180 సర్వే నంబర్‌లో 2–11 ఎకరాల భూమి కొనుగోలు చేశాం. ప్రభుత్వం అట్టి భూమికి డబ్బులను అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం సర్వే చేయించి అట్టి భూమిని పేదలకు ఇళ్ల స్థలాల కోసం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

గూడూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ అన్నారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో మంగళవారం పథకం ద్వారా మంజూరైన రూ. 2లక్షల నగదు చెక్కును ఖాతాదారుడైన నామినీ ధరంసోతు జ్యోతికి ఆయన అందించారు.

గడ్డివాము దగ్ధం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని పర్వతగిరి గ్రామంలో గాండ్ల రాజాలు అనే రైతుకు చెందిన గడ్డివాములు ప్రమాదవశాత్తు మంగళవారం అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ ఇనుగుర్తి శ్యాంకుమార్ స్పందించి జీపీ ట్రాక్టర్ ద్వారా నీటిని తెప్పించి మంటలను ఆర్పారు. ప్రమాదంలో బాధిత రైతుకు రూ.20వేల ఆర్థికనష్టం వాటిల్లింది.

ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృథా

గూడూరు: దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని కేసీఆర్ ప్రభుత్వం వృథా చేస్తుందని ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఇవ్వక ముందు ఆంధ్రా పాలకులు తెలంగాణను దోచుకుంటున్నారని చెప్పిన సీఎం కేసీఆర్ అధికారం చేపట్టాక ఆయన చేస్తుందేమిటో ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. తెలంగాణ సాధించి 10 సంవత్సరాలు అయిందని, దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తూ, పబ్బం గడిపే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు బుద్ధి చెపుతారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండి. యాకూపాష, మండల యూత్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, జిల్లా నాయకులు జెన్నా రెడ్డి వెంకటేశ్వర్లు, మేకల వీరన్నయాదవ్, దోమ సతీష్, కందిక కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్

క్రైం కార్నర్..

కడుపునొప్పి భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్: కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ మండలంలోని ఉత్తర తండా జీపీ పరిధిలోని గుర్రలగుట్ట తండాలో మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర తండా జీపీ పరిధిలోని గుర్రలగుట్ట తండాకు చెందిన గుగులోత్ రామ్యు (70) కొంత కాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈక్రమంలో మంగళవారం మధ్యాహ్నం రామ్యు పురుగుల మందుతాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన స్థానికులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా ఆ వృద్ధుడు మృతిచెందాడు. మృతుడి కుమారుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు ఢీకొని గేదె, దూడ మృతి

కేసముద్రం: మండలంలోని పెద్దమోరితండా జీపీ సమీపంలోని రైల్వేట్రాక్ దాటుతున్న గేదే, ఆవును మంగళవారం అప్‌లైన్‌లో వెళ్తున్న గూడ్సురైలు ఢీకొట్టడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

ముగ్గురుపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ సమీపంలో ఏర్పడిన దివ్యాంగుల కాలనీ గుడిసెల తొలగింపు ఘటనలో ముగ్గురుపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వై.సతీష్ మంగళవారం తెలిపారు. తహసీల్దార్ ఇమ్మానియల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండీ రజియా, గుగులోతు యమున, ఇస్సంపల్లి ఉపేంద్రపై కేసు నమోదు చేశామని తెలిపారు.

విధి నిర్వహణలో ప్రమాదం



గాయపడిన విజయ్‌కుమార్

దంతాలపల్లి: మండలం విధినిర్వహణలో ప్రమాదం జరిగి కార్యదర్శికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎంపీఓ అప్సర్‌పాషా కథనం ప్రకారం.. మండలంలోని బొడ్లాడ గ్రామానికి ఔట్ సోర్సింగ్‌లో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జెర్పుల విజయ్‌కుమార్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల రూపకల్పనపై నిర్వహంచిన సమావేశం పాల్గొని సీసీ వెంకన్నతో కలిసి బైక్‌పై వెళ్తున్నాడు. బైక్ టైర్‌లో గాలిపోవడంతో బైక్ అదుపుతప్పి రోడ్డుపై ఈడ్చికెళ్లింది. విజయ్‌కుమార్ మోహంపై తీవ్రగాయాలు, వెంకన్నకు స్వల్ప గాయలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. సీసీ వెంకన్నకు గతంలో జరిగిన ప్రమాదంలో కాలు, చేయి విరిగింది.

ఇష్టానుసారంగా ఫీజుల వసూళ్లు



వినతిపత్రం ఇస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని అనుమతులు లేని విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డీఈఓ సూపరిండెంటెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం కాక ముందే ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సుల్లో విద్యార్థులను బడులకు తీసుకెళ్తున్నారని, సీనియార్టీ ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాల ఆవరణంలో ఫీజుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని, యూనిఫాం, పుస్తకాల ఫీజులను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ రాంబాబు, నాయకులు రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

చిన్నగూడూరు: బాల్య వివాహాలను, బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలిద్దామని కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మండల ఆర్గనైజర్ చిత్తారి సోమన్న అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మంగళవారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనదేశంలో ఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతున్నాయని, బాల కార్మికులను పనిలో పెట్టుకుని వెట్టిచాకిరీ చేపిస్తున్నారన్నారు. బాల కార్మికులను వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి, చదువుకునే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకు తల్లితండ్రులు, సమాజం సహకరించి బాలలకు బంగారు బాట చూపించాలని అన్నారు. అనంతరం ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు యలమంద, వెంకటమ్మ, పూజిత, నరేష్, మహేష్, తదితరులు ఉన్నారు.



ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సోమన్న

తాగునీటి సమస్య పరిష్కరించాలి



కాలనీవాసులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్

బయ్యారం: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తీర్చేందుకు జెడ్పీ నిధుల నుంచి రూ.4లక్షలు విడుదల చేస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు ప్రకటించారు. మంగళవారం బయ్యారంలోని ఎస్సీ కాలనీలో ఆమె సందర్శించి కాలనీ వాసులతో మాట్లాడారు. తాగునీటి పరిష్కారం కోసం సంబంధిత మిషన్ భగీరథ అధికారులతో ఆమె మాట్లాడి, పనులు రేపటి నుంచి ప్రారంభించి తాగునీటి సమస్య తీర్చాలని ఆదేశించారు. అదే విధంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఆమెకు వివరించడంతో, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, ఉపేందర్, ఏఈ శ్రీజ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలు

కురవి: సీరోలు, కురవి మండలాల్లోని వివిధ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం మంగళవారం ముమ్మరంగా జరిగింది. సీరోలు మండలం కాంపల్లి ఉన్నత పాఠశాలలో చేరాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే కురవి మండలం కొత్తూరు(సీ) శివారు బంచరాయి తండా జీపీలో పాఠశాల హెచ్ఎం లత ఆధ్వర్యంలో సర్పంచ్ శరత్‌నాయక్ సమక్షంలో ఇంటింటికి తిరిగి పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు.

డోర్నకల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం సకల సదుపాయాలు కల్పిస్తున్నామని డోర్నకల్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మరియా మాణిక్యం తెలిపారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కాలా సురేందర్‌జైన్, ఉపాధ్యాయులు సునీల్, అప్పిరెడ్డి, మాధవరావు, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని పలుగ్రామాల్లో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు.

కొత్తగూడ: ఆశ్రమ పాఠశాలలో చేరాలని మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.

మరిపెడ రూరల్: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని చిల్లంచర్ల హైస్కూల్ హెచ్ఎం అమరేందర్ రెడ్డి తల్లిదండ్రులకు సూచించారు. గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీశైలం , అశోక్, హరి, శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కఠినంగా శిక్షించాలి

గార్ల: మహిళా రెజ్లర్లపై లైంగిక దాడులకు పాల్పడుతున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం గార్లలో ప్లకార్డులతో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, నాయకులు అంబటి వీరస్వామి, అప్పిరెడ్డి, మౌలాన, శ్రీను, జడ శ్రీను, నరేష్, రాజు, కోటయ్య, బిక్షం, అంజయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

సర్పంచ్‌పై ఫిర్యాదు

కేసముద్రం: మండలంలోని సర్వాపురంతండా జీపీకి చెందిన సర్పంచ్ స్థానికంగా ఉండడం లేదని, పైగా సర్పంచ్ చిన్నకుమారుడు ఇతర దేశంలో ఉండగా, అతనికి ఇక్కడ పింఛన్ మంజూరవుతుందని ఆరోపిస్తూ, డీపీకు ఫిర్యాదు చేసినట్లు ఉపసర్పంచ్ బాలోజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ఆకేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని, ఓనర్, డ్రైవర్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ కుమార్ మంగళవారం తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

గార్ల: మండలంలోని పూమ్యాతండాకు చెందిన అర్హులైన వారు మాత్రమే రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఈ.రాము మంగళవారం తెలిపారు. ఇప్పటి వరకు పూమ్యాతండా నుంచి 15 దరఖాస్తులు మాత్రమే అందాయని, అర్హులైన వారు రేపటిలోగా చేసుకోవాలని ఆయన కోరారు.

గౌరవ వేతనం అందించాలి

తొర్రూరు: రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సోమిరెడ్డి అన్నారు. మంగళవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారు నాగేంద్రప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రు, రంగయ్య, శ్రీనివాస్, స్రవంతి పాల్గొన్నారు.

దివ్యాంగుల గుడిసెలు కూల్చడం అన్యాయం

కొత్తగూడ: జిల్లా కేంద్రంలో నిరుపేద దివ్యాంగులు వేసుకున్న గుడిసెలు కూల్చడం అన్యాయం అని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు మిడుతపల్లి యాకయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు ఎకరాల కొద్ది ఆక్రమించినా పట్టించుకోని అధికారులు దివ్యాంగుల గుడిసెలను కూల్చడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా దివ్యాంగుల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో సమ్మయ్య, ప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

గంగారం: మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన ఐదుగురికి రూ.1.35లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, సర్పంచ్ గోగ్గల సుగుణలక్ష్మయ్య, మామిడిగూడెం సర్పంచ్ కాంతారావు పాల్గొన్నారు.

గోవధ నిషేధ చట్టాన్ని కఠినతరం చేయాలి

పెద్దవంగర: గోవధ నిషేధ చట్టాన్ని కఠినతరం చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో మహేశ్వరి గోశాల ప్రతినిధి కిరణ్ అధ్యక్షతన సమావేశం చేపట్టారు. కార్యక్రమంలో మహేష్ అగర్వాల్ పాల్గొని మాట్లాడారు. గోవధ జరగకుండా పోలీస్, టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించాలని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో బీరన్న విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు



గూడూరు: మండల కేంద్రంలోని గొల్లగూడెంలో గొల్లకురుమల ఆరాధ్యదైవమైన బీరన్న, అక్కమహంకాళి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు మంగళవారం భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు కుండె కిషన్, ప్రధాన కార్యదర్శి కోరె కుమారస్వామి, పెద్దగొల్ల మండల కొమురయ్య, సారగొల్ల మంగ చేరాలు భారీ ఏర్పాట్లు చేశారు. అనంతరం గోపూజ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షా కంకణంతో పంచగవ్యప్రాసన, అంకురార్పణ, కలశస్థాపన చేసి హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కోరె కొమురయ్య, మండల మల్లేష్, దయ్యాల ఉపేందర్, మంగ కుమారస్వామి, కడారి కుమారస్వామి, కులపెద్దలు పాల్గొన్నారు.

నూతన ప్రభుత్వ ఏర్పాటు ఖాయం



తొర్రూరు: కాంగ్రెస్ నాయకత్వంలో తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడనుందని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కర్ణాటకలో ఫలితాలు రాష్ట్రంలో పునరావృతం అవుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య, ధీకొండ శ్రీనివాస్, బచ్చలి లక్ష్మణ్, దేవేందర్‌నాయక్‌లు పాల్గొన్నారు.